2018లో సిబిఐ 316 అవినీతి కేసులు నమోదు

లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానమిచ్చిన మంత్రి

న్యూఢిల్లీ : గడిచిన సంవత్సరం (2018)లో కేంద్ర దర్యాప్తు సంస్థ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) 316 అవినీతి కేసులను నమోదు చేసినట్లుగా కేంద్ర ప్రభుత్వం బుధవారం వెల్లడించింది. గత ఐదేళ్ల కాలంలో సిబిఐ మొత్తం 2,167 అవినీతి కేసులను నమోదు చేయగా ఇందులో అత్యధికంగా 547అవినీతి కేసులు 2014లో నమోదయినట్లుగా తెలిపింది. 2015లో 489, 2016లో 417,2017 లో 388 కేసులు నమోదయినట్లుగా లోక్‌సభలో కేంద్రం లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. అదేవిధంగా 2014లో644 కేసులను సిబిఐ కోసివేయగా, 2015లో 488, 2016 లో 404, 2017లో 353 కేసులను తోసిపుచ్చినట్లుగా తెలిపారు. అదేవిధంగా సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సివిసి)కి 2018లో అవినీతి ఆరోపణలతో 33,645 ఫిర్యాదులు అందినట్లుగా కేంద్రం తెలిపింది. ఈవిధమైన ఫిర్యాదులు2017లో26,052,2016లో51,207,2015లో32,149,2014లో 64,410 సివిసికి ఫిర్యాదులు అందినట్లుగా కేంద్ర హోంశాఖా సహాయమంత్రి జితేంద్రసింగ్ లోక్‌సభలో వెల్లడించారు. చాలా ఫిర్యాదులు పోస్టల్ ద్వారా, ఆన్‌లైన్ మార్గంలో సంస్థల వెబ్‌పోర్టల్లో నమోదవుతున్నట్లు గా ఆయన అన్నారు. ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను తేలిగ్గా నమోదు చేయడానికి మంత్రిత్వ శాఖసెంట్రలైజ్డ్ పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెస్, మానిటరింగ్ సిస్టమ్ (సిపిజిఆర్ఎంఎస్) వ్యవస్థను అభివృద్ధి చేసినట్లుగా వివరించారు.

విదేశాల్లో ఖైదు చేయబడ్డ భారతీయుల సంఖ్య 8,189

సౌదీ అరేబియా జైళ్లలో మగ్గుతున్న భారతీయులు అత్యధికం

లోక్‌సభకు సమాధానమిచ్చిన కేంద్ర విదేశీవ్యవహారాల శాఖామంత్రి

న్యూఢిల్లీ : భారతదేశానికి చెందిన 8,189 మంది వివిధ దేశాలకు చెందిన జైళ్లలో ఖైదు చేయబడినట్లుగా కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి లోక్‌సభలో బుధవారం సమాధానమిచ్చారు. ముఖ్యంగా సౌదీ అరేబియాలో అత్యధిక సంఖ్యలో భారతీయులు ఖైదు చేయబడినట్లుగా వివరించారు. మొత్తం విదేశాల్లో ఖైదు చేయబడిన భారతీయుల్లో సగం దాదాపు 4,206 మంది నాలుగు గల్ఫ్ దేశాల్లోని జైళ్లలో ఉన్నట్లుగా కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి వి. మురళీధరన్ లోక్‌సభకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు. సౌదీ అరేబియాలో అత్యధికంగా 1,811 మంది ఖైదు చేయబడ్డారని తెలిపారు. యుఎఇలో 1,392 మంది జైళ్లలో ఉన్నట్లుగా మంత్రి వివరించారు. భారత్, యుఎఇల నడుమ 2011లో ఖైదీల అప్పగింత అంశంపై ఒప్పందం కుదిరినట్లుగా మంత్రి మురళీధరన్ వెల్లడించారు. ఈ ఒప్పందం 2013 నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. ఈ ఒప్పందం జరిగినా ఇంతవరకూ యుఎఇ నుంచి ఒక్క ఖైదీ కూడా భారత్‌కి అప్పగించబడలేదని ఆయన స్పష్టం చేశారు. 2018లో దుబాయ్ కాన్సులేట్‌లో 77 మంది భారతీయ ఖైదీల అప్పగింతపై ఆ దేశానికి ప్రతిపాదన పెట్టినట్లుగా ఆయన వివరించారు. ఈ ప్రతిపాదన ప్రాసెసింగ్ దశలో ఉన్నట్లుగా మంత్రి తెలిపారు. 2016 నుంచి ఇప్పటివరకూ 125 దేశాల నుంచి 14,312 మంది భారతీయుల మృతదేహాలను భారత్‌కు రప్పించినట్లుగా మంత్రి మరో ప్రశ్నకు సమాధానంగా జవాబిచ్చారు.

కొట్టుకొచ్చిన గల్లంతయిన పర్వతారోహకుల మృతదేహాలు

పితోర్‌గఢ్ (ఉత్తరాఖండ్): నెలక్రితం నందాదేవి ఈస్ట్ పర్వతం పైన మృతిచెందిన ఏడుగురు పర్వతారోహకుల మృతదేహాలు బుధవారం ప్రవాహంలో కొట్టుకొచ్చాయి. ఈ మృతదేహాలను హాల్దవాని మెడికల్ కళాశాలకు పోస్ట్ మార్టం నిమిత్తం తరలించినట్లుగా అధికారులు తెలిపారు. ఎనిమిదిమంది పర్వతారోహకులు నందాదేవి పర్వతాన్ని అధిరోహించడానికి బయలు దేరి మే 25న గల్లంతయిన విషయం తెలిసిందే. ఈ పర్వతారోహకుల బృందానికి ప్రముఖ బ్రిటిష్ పర్వతారోహకుడు మార్టిన్ మోరన్ నాయకత్వం వహించారు. ఆయన గతంలో ఈ పర్వతాన్ని రెండుసార్లు అధిరోహించారు. జాన్ చార్లెస్ మెక్‌లారెన్, రిచర్డ్ పేయినే, రూపర్ట్ జేమ్స్ వీరంతా యుకెకి చెందినవారు. వీరంతా ఈ యాత్రికుల బృందంలో సభ్యులుగా ఉన్నారు. అలాగే రూత్ మార్గరేట్ మెక్ కాన్స్ (ఆస్ట్రేలియా), ఆంథోని ఎడ్వర్డ్ సుడేకమ్, రోనాల్డ్ ఇసాక్ బీమెల్ (యుఎస్)లతోపాటు అనుసంధాన కర్త చేతన్ పాండే యాత్రికుల బృందంలో ఉన్నారు.

2014 నుంచి 2018 వరకు

800 మంది ఉగ్రవాదులు హతం

లోక్‌సభలో రక్షణ శాఖా సహాయ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్‌లో కేంద్ర భద్రతా ద ళాలు 2014 నుంచి ఇప్పటి వరకూ 800 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లుగా కేంద్రం బుధవారం పార్లమెంట్‌లో వెల్లడించింది. 2018లో 249 మంది ఉగ్రవాదులను భద్రతా దళాలు హతమార్చినట్లుగా తెలిపారు. 2014లో 104, 2016లో 97, 2016లో 140, 2017లో 210 మంది ఉగ్రవాదులు కేంద్ర భద్రతా బలగాల చేతిలో హతమయినట్లుగా రక్షణ శాఖా సహాయమంత్రి శ్రీపాద నాయక్ లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానమిచ్చారు. సరిహద్దుల్లో చొరబాటుదార్లను అణచివేయడమేకాక ఉగ్రవాద కార్యకలాపాలను కేంద్రభద్రతా దళాలు అరికట్టాయని మంత్రి వివరించారు. వివిధ తీవ్రవాద వ్యతిరేక ఆపరేషన్లు చేపట్టడం ద్వారా భద్రతా దళాలు ఉగ్రవాదులను పెద్ద సంఖ్యలో ఏరివేసినట్లుగా ఆయన తెలిపారు. ఇండియా–పాక్‌ల నడుమ మార్చ్, ఏప్రిల్, మే నెలలో వరుసగా 267, 234, 221 కాల్పుల ఉల్లంఘన కేసులు నమోదయినట్లుగా మంత్రి వెల్లడించారు. భారత్‌కు సాయుధ డ్రోన్ల అమ్మకాలను చేపట్టడానికి అంగీకరించినట్లుగా మంత్రి తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని, వివిధ రకాల దేశీయ, అంతర్జాతీయ సంస్థల సహకారంతో ఈ విధమైన నైపుణ్యాన్ని కేంద్ర భద్రతా దళాలకు అందించనున్నట్లు మంత్రి శ్రీపాదనాయక్ తెలిపారు.

భారత ప్రజలకు, ప్రభుత్వానికి

ఇజ్రాయెల్ మద్యం కంపెనీ క్షమాపణ

జెరూసలెం: ఇజ్రాయెల్ 71వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఇటీవల మద్యం సీసాలపై మహాత్మా గాంధీ బొమ్మను పెట్టి భావోద్వేగాలను నొప్పించినందుకు, వివాదాస్పదం చేసినందుకు భారత ప్రజలకు, ప్రభుత్వానికి ఇజ్రాయెల్ కంపెనీ క్షమాపణలు చెప్పింది. ఇజ్రాయెల్ కంపెనీ మద్యం సీసాలపై మహాత్మా గాంధీ బొమ్మనుంచినందుకు రాజ్యసభ సభ్యులు మంగళవారం ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాదు ఈ విషయాన్ని పరిశీలించి తగిన చర్య తీసుకోవాలని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌ను రాజ్యసభ చైర్మన్ ఎం వెంకయ్య నాయుడు ఆదేశించారు. 'భారత ప్రజలకు, ప్రభుత్వానికి...వారి సెంటిమెంట్లను నొప్పించినందుకు హృదయపూర్వకంగా మల్కా బీర్ క్షమాపణలు చెబుతోంది' అని ఆ కంపెనీ బ్రాండ్ మేనేజర్ గిలాడ్ డ్రార్ తన ప్రకటనలో తెలిపారు. 'మేము మహాత్మా గాంధీని అత్యధికంగా గౌరవిస్తాం, విలువిస్తాం. మా మద్యం సీసాలపై మహాత్ముడి బొమ్మను పెట్టిన మా చర్యకు మేము చింతిస్తున్నాం' అని కూడా చెప్పారు. ఇజ్రాయెల్‌లోని భారత ఎంబసీ ఈ విషయాన్ని లేవనెత్తాక ఆ సీసాల ఉత్పత్తి, సప్లయ్‌ను ఆపేశామని కూడా ఆయన చెప్పారు. 'తయారీదార్ల ఉద్దేశం మహాత్మా గాంధీకి గౌరవం ఇవ్వాలన్నదే. ఇదివరలో పరిమిత మద్యం సీసాలపై మాజీ ప్రధానులు డేవిడ్ బెన్ గురియన్, గోల్డా మీర్ , మెనాచెం బెగిన్ బొమ్మలు కూడా ముద్రించారు. అలాగే పరిమిత మద్యం సీసాలపై చోటు పొందిన ఇతర ప్రముఖ వ్యక్తి జియోనిజం పితామహుడు థియోడర్ హెర్జెల్. ఈ పరంపరలో మంచిరీదు తెలియకుండా ఇజ్రాయెల్ కంపెనీ మద్యం సీసాలపై మహాత్ముడి బొమ్మను కూడా వేసేసింది. భవిష్యత్తులో కూడా భారతీయుల సెంటిమెంట్లను మనసులో ఉంచుకుంటామని డ్రార్ వాగ్దానం చేశారు.

గంజాయి దారులు!

- భద్రాచలం మీదుగా రవాణా
- నిత్యం పట్టుపడుతున్నా నిఘా నిల్

ప్రజాపక్షం/భద్రాచలం : భద్రాచలం మీదుగా గంజాయి వాసనలు గుప్పుమంటున్నాయి. ఒడిస్సా రాష్ట్రంతో పాటు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గంజాయి సాగు పెద్దఎత్తున సాగుతోంది. అక్కడివి గిరిజనులకు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి గంజాయిని సాగు చేయించే ముఠా ఉన్నట్లు తెలుస్తోంది. దట్టమైన అడవులు, కొండకోనల మధ్య ఉండే ఆయా ప్రాంతాలు మావోయిస్టుల సేఫ్‌జోన్‌లు. అందుకే ఆ రాష్ట్రంలోని అటవీ, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులు ఎవరూ అటుగా కనీసం కన్నెత్తి కూడా చూడరు. ఈ విషయమ్మార్గదర్శకులు బాగా కలిసొచ్చే అంశం. ఇటుగా అటూ... ఒడిస్సా రాష్ట్రంలో ప్యాకెట్లుగా తయారు చేయించుకుని బ్యాగులు, ట్రాక్టర్లు, గడ్డి వ్యాన్లు, ఇన్నోవాకార్లు, బోలెరో వాహనాల్లో పెద్ద ఎత్తున తరలించుకుపోతున్నారు.తాజాగా భద్రాచలంలో సుమారు రూ.4 లక్షల విలువ చేసేగంజాయిని పట్టుకున్నారు. ఇంకో ప్రక్క అటునుంచి వ స్తున్న బస్సుల్లో సైతం బ్యాగుల్లో అమర్చిపెట్టి ఐక్యతికి సమాచారం ఇచ్చి గుట్టు చ ప్పుడు కాకుండా పనులు కానిచ్చేస్తున్నారు. ఇప్పటికే చాలా మంది నిరుద్యోగ యువకులు గంజాయి వ్యాపారంపై దృష్టి సారించినట్లు సమాచారం. మొన్నపట్టుబడిన వారిలో మహబూబా బాద్ ప్రాంతానికి చెం దిన వారు ఉన్నట్లు వెల్లడైంది. అక్కడ్నుంచి తెచ్చిన గం జాయిని రైలు మార్గాల ద్వారా రాత్రిపూట ఇతర రాష్ట్రాలకు తరలించుకుపోతున్నట్లు తెలుస్తోంది. డోర్నకల్, మహబూబాబాద్, కాజీ పేట, వరంగల్ వంటి ప్రాంతాల్లో గుట్టు చప్పుడు కాకుండా దాచి ఉంచి రా త్రి వేళల్లో ఇతర రాష్ట్రాల రైళ్ల లో వేస్తున్నట్లు సమాచారం. అక్కడ్నుంచి ముందుగా మహారాష్ట్రకు అక్కడ్నుంచి ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జిల్లా వ్యా ప్తంగా పలు మార్లు పట్టుబడ్డ గంజాయిని, సరఫరా దారులను కోర్టుకు సరెండర్ చేస్తున్న అధికారులు ఆ తర్వాతి పనైపోయినట్లు చేతులు దులుపుకుంటున్నారు.

అంతా షరామామూలే... నిత్యం గంజాయి పట్టుబడుతున్నప్పటికీ అంతా షరామామూలు గానే సాగిపోతోంది.దొరికితేనే దొంగ లేదంటే దొర అనే చందంగా ఉన్నట్లు తెలుస్తోంది. గంజాయి సరఫరా వెనుక బడా హస్తాలే ఉన్నట్లు పలువురు ఆ రోపణ ... ఈ సోటా చర్చించుకుంటున్నారు. ఐదు అంచెల వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నస్మగ్లర్లు వారి ముఖాలు కనిపించకుండా అనుచరులతో సరఫరా చేయించుకుని ఇతర రాష్ట్రాలు, దేశాలకు పంపించి పెద్ద ఎత్తున లాభాలు గడిస్తున్నట్లు తెలుస్తోంది. మరో ప్రక్క హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, కొత్తగూడెం, ఖమ్మం వంటి నగరాల్లో గంజాయికి యువతను బానిసలుగా చేసే ప్రయత్నాలు పెద్ద ఎత్తున సాగుతున్నాయి. ఇప్పటికే గంజాయి మత్తులో తూలుతున్నారనే వాదన వినిస్తోంది. పట్టుబడినప్పుడే కాకుండా మూలాలపై పెద్ద ఎత్తున నిఘా పెట్టి క్రింది నుండి పై వరకు ఉన్న గంజాయి స్మగ్లరు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

69 మంది ఎంఎల్‌ఎలను తరలించిన కాంగ్రెస్

గాంధీనగర్: గుజరాత్ రాజ్యసభ ఉప ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. ఎంఎల్‌ఎలను ప్రలోభ పరచడం, క్రాస్ ఓటింగ్‌కు అవకాశం ఉందని అనుమానిస్తున్న కాంగ్రెస్ పార్టీ 69 మంది ఎంఎల్‌ఎలను రాజస్థాన్‌లోని మౌంట్ అబూకు తరలించింది. వీరిని తిరిగి ఓటింగ్ జరిగే రోజు గాంధీ నగర్‌కు తీసుకురానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపా యి. గుజరాత్ నుంచి ఎన్నికలు జరిగే రెం డు రాజ్యసభ స్థానాలకు ఈనెల 5న ఓటింగ్ ఉంటుంది. ఉదయం 9 గంటల నుంచి మ ధ్యాహ్నం 4 గంటల వరకూ పోలింగ్ నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు ఉంటుంది. గుజరాత్ రాజ్యసభ ఉపఎన్నికలకు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కాంగ్రెస్ తరపున ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. ఉప ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే గుజరాత్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రాజీవ్ సతవ్‌తో గెహ్లాట్ సంప్రదింపులు జరిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, మరో మంత్రి స్మృతి ఇరానీ తమ రాజ్యసభ సభ్యత్వాలను వదులుకోవడంతో ఈ రెండు స్థానాలకు ఉపఎన్నికలు జరుగుతున్నాయి. బిజెపి తమ అభ్యర్థులుగా విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జై శంకర్, జుగల్జీ ఠాకూర్‌లను బరిలోకి దింపింది. కాంగ్రెస్ నుంచి చంద్రికా చౌడసమ, గౌరవ్ పాండ్య పోటీలో ఉన్నారు. 182 మంది సభ్యుల గు జరాత్ అసెంబ్లీలో బిజెపికి 100 మంది, కాంగ్రెస్‌కు 71 మంది సభ్యుల బలం ఉంది.

రూ.100కోట్లు కట్టండి

మేఘాలయ ప్రభుత్వానికి సుప్రీం ఆదేశాలు

న్యూఢిల్లీ : అక్రమ బొ గ్గు గనుల తవ్వకాలను అరికట్టనందుకు గా నూ జాతీయ హరిత ట్రై బ్యునల్ విధించిన రూ.100 కోట్ల జరిమానా ను వెంటనే జమ చే యాలని మేఘాలయ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేగా క అక్రమంగా తవ్విన బొగ్గునంతా కోల్ ఇండి యా లిమిటెడ్ కు అప్పగించాలని ఆదేశా లు జారీ చేసింది. మేఘాలయలో పెద్ద మొ త్తంలో అక్రమ బొగ్గు గనుల తవ్వకాలు జరుగుతున్న విషయం తెలిసిందే. గతేడాది డిసెంబరు 13న తూర్పు జయంతియా హిల్స్ ప్రాంతంలో అలా అక్రమంగా తవ్వుతున్న ఓ బొగ్గుగనిలో వరద నీరు చేరి 15 మంది కూలీలు చిక్కుకుపోయా రు. సహాయక సిబ్బంది ఎంతగానో శ్రమించినప్పటికీ వారిని కాపాడలేకపోవడంతో పా టు మృతదేహాలు కూడా వెలికితీయలేకోయా రు. ఇప్పటి వరకు అగని నుంచి కేవలం ఇద్దరి మృతదేహాలు మాత్రమే బయటపడ్డాయి. ఈ ఘటన నేపథ్యంలో అక్రమ బొగ్గు గనుల తవ్వకాలపై జాతీ య హరిత ట్రైబ్యునల్ ఆగ్రహం వ్య క్తం చేసింది. బొగ్గు గ నుల తవ్వకాలను అరికట్టడంలో విఫలమైనందుకు గానూ జనవరి 4న మేఘాలయ ప్రభుత్వానికి రూ. 100కోట్ల జరిమానా విధించింది. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలవ్వగా బుధవారం విచారణ చే పట్టిన న్యాయస్థానం ఎన్‌జిటి నిర్ణయానికే మ ద్దతిచ్చి ంది. వెంటనే ఆ రూ.100కోట్ల జరిమా నా చెల్లించాలని ఆదేశించింది. అంతేగాక.. అ క్రమంగా తవ్విన బొగ్గునంతా కోల్ ఇండి యా లిమిటెడ్‌కు ఇవ్వాలని, దాన్ని కోల్ ఇండియా వేలం వేసి వచ్చిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వాని కి జమ చేస్తుందని న్యాయస్థానం స్పష్టం చేసింది.

మట్టిలో మాణిక్యాలను వెలికితీసిన మాగ్మా ఫిన్‌కార్ప్

పాట్నా : ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) లో ర్యాంక్ ఆఫీసర్ పోస్ట్‌ను ప్రియాంపల్ కుమార్ పొందారు. బీహార్ రాష్ట్రంలోని నలందకు చెందిన వ్యవసాయ కూలీ కుమారుడు ప్రియాంపల్ కుమార్. వీరి సంవత్సర ఆదాయం 1 లక్ష రూపాయల లోపు మాత్రమే! ప్రియాంపల్ కుమార్ బీటెక్ (ఏరో స్పేస్ ఇంజనీరింగ్)లో అడ్మిషన్‌ను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఐఎస్‌టి), త్రివేండ్రంలో పొందారు. అతను ఇస్రో కోసం కొన్ని సంవత్సరాలు పనిచేయడంతో పాటుగా ఆ తరువాత మరింతగా చదువుకునేందుకు విదేశాలు వెళ్లాలనుకున్నారు. బీహార్‌లోని మాతీపూర్‌కు చెందిన సతీశ్ కుమార్ సుమన్ తన బీటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్)ను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బెనారస్ నెలకు 3 వేల రూపాయలు మాత్రమే. సతీశ్‌కు ఐఏఎస్ ఆఫీసర్ కావాలన్నది కల. బీహార్‌కు చెందిన రోజువారీ కూలీ కుమారుడు సత్యంకుమార్. అలహాబాద్ లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) నుంచి బీటెక్ (ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్) చేశాడు. క్వాల్‌కామ్ నుంచి అతను సంవత్సరానికి 15 లక్షల రూపాయల ప్యాకేజీ అతను ఉద్యోగం పొందారు. రెండేళ్ల పనిచేసిన తరువాత ఎంటెక్ చేయాలని అతను కోరుకుంటున్నారు. అల్పాదాయ వర్గాలకు చెందిన ఈ ప్రతిభావంతులైన విద్యార్థులు, తమ విద్యా లక్ష్యాలను ప్రతిష్టాత్మక ఇన్‌స్టిట్యూట్ ఫిన్ కార్ప్ ప్రారంభించిన విద్యార్థి సాధికారిత కార్యక్రమం ఇది.

చిక్కబళ్లాపుర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం



11 మంది దుర్మరణం

బెంగళూరు: కర్ణాటకలోని చిక్కబళ్లాపుర్‌లో బుధవారం నాడు ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ప్రైవేటు బస్సు, చిన్న సరుకు రవాణా వా హనం ఢీకొని 11మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మరికొందరు గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన పోలీసులు వారికి చికిత్స అందిస్తున్నారు. ఓ ప్రైవేటు బస్ చింతమణి నుంచి బెంగళూరుకు వెళ్తోంది. మరోవైపు, సరుకు రవాణా వాహనం ముదుగమల్ల నుంచి చింతమణికి ప్రయాణిస్తోంది. ఈ రెండు వాహనాలు చిక్కబళ్లాపుర్ మీదుగా వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

కిష్ట్వార్ జైలు సమీపంలో డ్రోన్ సీజ్

గతి తప్పి డ్రోన్ జైలు పరిసరాలవైపు వెళ్లిం దన్నారు.

జమ్ము: జమ్మూకశ్మీర్‌లో అత్యంత భద్రత కలిగిన కిష్ట్వార్ జైలు పరిసరాల్లో తిరుగుతున్న డ్రోన్‌ను సీజ్ చేసి కాల్చివేసినట్లు అధికారులు బుధవారం తెలి పారు. మంగళవారం సాయంత్రం డ్రోన్‌ను సీజ్ చేసి, విచారణ చేపట్టినట్లు కిష్ట్వార్ జిల్లా సీనియర్ ఎస్‌పి శక్తి పాఠక్ వెల్లడిం చారు. సోమవారం జిల్లాలోని కేశ్వాన్ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 35 మంది మృతి చెందగా, 12 మంది గాయ పడ్డారు. బాధితులను గుర్తించే పనుకు డ్రోన్ వాడినట్లు ఆ ధి కారులు భావిస్తున్నారు. సహాయకచర్యల్లో సాంకేతిక కారణాలతో

హెచ్‌డిఎఫ్‌సి వినూత్న రిక్రూట్‌మెంట్

ముంబయి : మణిపాల్ గ్లోబల్ అకాడమీ ఆఫ్ బిఎఫ్ఎస్ఐతో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ భాగస్వామ్యం చేసుకుని బుధవారం నాడు ఫ్యూచర్ బ్యాంకర్స్ ప్రోగ్రామ్ (ఫ్యూచర్ బ్యాంకర్స్)ను ప్రారంభించింది. యువ గ్రాడ్యుయేట్లను అత్యున్నత శిక్షణ కలిగిన దక్షత ఆహార్యంతో వినియోగదారులను ఎదుర్కొనే వృత్తులుగా మలిచేందుకు లక్ష్యంగా చేసుకున్న కార్యక్రమమిది. ఇది క్యాంపస్ లోపల అభ్యాసం, ఇంటర్న్‌షిప్, విజయవంతంగా కోర్సు ముగించిన ఎడల బ్యాంకు వద్ద పూర్తి సమయం ఉద్యోగ అవకాశాన్ని అందిస్తుంది. అర్హత కలిగిన యువ ఎగ్జిక్యూటివ్స్‌ను సృష్టించడం, అలాగే స్థిరమైన అత్యున్నత నాణ్యత కలిగిన కస్టమర్ సర్వీస్ అనుభవాలు భౌగోళిక, ప్రాంతీయ, భాషల వ్యాప్తంగా భరోసా కల్పించడం ఈ కార్యక్రమ ఉద్దేశం. ఈ ఫ్యూచర్ బ్యాంకర్స్ కార్యక్రమం ఫుల్ టైమ్ రెసిడెన్షియల్ కోర్సు. దీనిలో పాల్గొన్న అభ్యర్థులు మొదటి ఆరు నెలలు మణిపాల్ గ్లోబల్ అకాడమీ ఆఫ్ బిఎఫ్ఎస్ఐ వద్ద గడపవలసి ఉంటుంది. తమ చివరి ఆరు నెలలు బ్యాంక్‌లో ఇంటర్న్‌గా పనిచేయాలి. విజయవంతంగా కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులు పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా సర్టిఫికెట్‌ను సేల్స్, రిలేషన్‌షిప్ బ్యాంకింగ్‌లో అందుకుంటారు. వీరిని బ్యాంకు దేశవ్యాప్తంగా తమ విభిన్నమైన శాఖల కోసం పర్సనల్ బ్యాంకర్స్‌గా విధుల్లోకి తీసుకుంటుంది. ఈ విధంగా విధుల్లోకి తీసుకున్నవారికి ప్రారంభ జీతం సంవత్సరానికి 4 లక్షల రూపాయలు పైన ఉంటుంది. వారెంచుకున్న నగరం/పట్టణం విభాగం అనుసరించి ఈ మొత్తం నిర్దేశించబడుతుంది. రాబోయే 2–3 సంవత్సరాలలో 5వేల మంది ఈ తరహా ప్రొఫెషనల్స్‌ను విధుల్లోకి తీసుకునేందుకు బ్యాంక్ ప్రణాళిక చేస్తుంది. అత్యంత కఠినమైన స్క్రీనింగ్ విధానంలో ఎంపిక చేస్తారు. ఈ స్క్రీనింగ్ పరీక్షలో ఆన్‌లైన్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ఉంటాయి. కేవలం షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులు మాత్రమే క్యాంపస్ ప్రోగ్రామ్‌లో చేరేందుకు అర్హులు. ఫీజు 3.3 లక్షల+ ట్యాక్స్. పూర్తి సంవత్సర కాలానికి ఈ ఫీజు ను మణిపాల్ గ్లోబల్ అకాడమీ ఆఫ్ బిఎఫ్ఎస్ఐకు చెల్లించాలి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాం కు నుం చి మార్కెట్ రేటుకన్నా తక్కువ వడ్డీ రేటుకు విద్యారుణాలను పొందవ చ్చు. ఈ ఫ్యూచర్ బ్యాంకర్స్ కార్యక్రమంలో చీఫ్ హ్యూమన్ రిసోర్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వినయ్ రజ్దాన్, మణిపాల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ గ్రూప్ సుబ్రత్ మొహంతి, గ్రూప్ ప్రెసిడెంట్ మణిపాల్ గ్లోబల్ అకాడమీ ఆఫ్ బిఎఫ్ఎస్ఐ రాబిన్ భౌమిక్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పాల్గొన్నారు.

ప్రముఖ పారిశ్రామికవేత్త

బికె బిర్లా కన్నుమూత



ముంబయి : ప్రముఖ పారిశ్రామికవేత్త, సెంచరీ టెక్స్‌టైల్స్ అండ్ ఇండస్ట్రీస్ చైర్మన్, కుమార్ మంగళం బిర్లా తాత బసంత్ కుమార్ బిర్లా (బికె బిర్లా 98) బుధవారం ముం బయిలో కన్నుమూశారు. బి.కె. బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అనే ఇంజనీరింగ్ కళాశాల నడుపుతున్న కృష్ణార్పణ్ ఛారిటీ ట్రస్ట్ చైర్మన్ కూడా అయిన బిర్లా ఛతార్‌లోని బిర్లా పబ్లిక్ స్కూల్, ముంబయి సమీపంలోని కళ్యాణ్‌లో బిర్లా కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, సైన్స్ అండ్ కామర్స్ స్థాపించారు. బిర్లాకు ఇద్దరు కుమార్తెలు జయశ్రీ మోహతా, మంజుశ్రీ ఖైతాను ఉన్నారు. అయితే కుమారుడు ఆదిత్య విక్రం బిర్లా, (కుమార మంగళం తండ్రి)1995, అక్టోబరులో మరణించారు. ప్ర ముఖ దాత ఘనశ్యామ్ దాస్ చిన్న కుమారుడైన బికె బిర్లా పత్తి, సిమెంట్, ప్లై వుడ్, పేపర్, విస్కోస్, పాలిస్టర్, నైలాన్, పేపర్ షిప్పింగ్, టైర్‌కార్డ్ టీ, కాఫీ, ఏలకులు, రసాయనాలు తదితర రంగాల్లో కీలక వ్యాపారాలను కలిగి ఉన్నారు. 15 ఏళ్ల ప్రాయం నుంచే పలు వ్యాపార కార్యక్రమాలలో కీలక పాత్ర పోషించిన బికె బిర్లా కేశోరాం ఇండస్ట్రీస్ చైర్మన్‌గా తన కెరియర్‌ను ప్రారంభించారు. బిర్లా మృతిపట్ల పలువురు పరిశ్రమ పెద్దలు, ఇతర పారిశ్రామికవేత్తలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వ్యాపార రం గానికి బిర్లా ఎనలేని సేవలందించారంటూ తమ సంతాపాన్ని ప్రకటించారు.

64వ వార్షికోత్సవంలో యమహా

చెన్నై:యమహా మోటార్ ఇండియా గ్రూప్‌ను ప్రారంభించి 64 సంవత్సరాలు అయిన సందర్భంగా, దేశంలోని సంస్థ డీలర్‌షిప్ నిర్వహకులు, వా రి కుటుంబాలతో కలిసి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఫ్లాగ్‌షిప్ పిక్నిక్ పేరిట చెన్నై, సూరజ్‌పూర్ , ఫరీదాబాద్ నగరాల్లో ఈ కార్యక్రమం ఏర్పా టు కాగా, ఎవరికి అందుబాటులో ఉన్న ప్రాంతంలో ఆయా డీలర్‌షిప్ నిర్వాహకులు పాల్గొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఇండియాలో 1955లో యమహా ప్రారంభమైంది.తొలి వైప– 1తోనే సంచలనాలు సృష్టించింది.

GAYATRI PROJECTS LIMITED

Regd & Corp. Office: 6-3-1090, B-1, T.S.R. Towers, Rajbhavan Road, Somajiguda, Hyderabad-500 082
Tel: +91 40 2331 0330 / 4284 / 4296 Fax: +91 40 2339 8435
E mail: cs@gayatri.co.in Web: www.gayatri.co.in
CIN : L99999TG1989PLC057289

వాటాదారులకు నోటీసు

విషయం: (1) చెల్లించని / క్లెయిమ్ చేయని డివిడెండ్లను క్లెయిమ్ చేయడానికి రిమైండర్.
(2) కంపెనీ యొక్క క్లెయిమ్ చేయని ఈక్విటీ షేర్లను ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపిఎఫ్) సస్పెన్స్ ఖాతాకు బదిలీ చేయడం.

ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ అండ్ రీఫండ్) రూల్స్, 2016 ("రూల్స్") తో చదివిన కంపెనీ యాక్ట్ 2013 ("ది యాక్ట్") లోని నిబంధనలకు అనుగుణంగా ఈ నోటీసు ఇవ్వబడింది. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MCA), భారత ప్రభుత్వం.

కంపెనీల చట్టం, 2013 ('చట్టం') లోని సెక్షన్ 124 (5) ప్రకారం, ఏడు సంవత్సరాల కాలానికి చెల్లించని లేదా క్లెయిమ్ చేయని అన్ని డివిడెండ్లను కంపెనీ 'ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్' (IEPF)కు బదిలీ చేయాల్సి ఉంటుంది.

2010-11 ఆర్థిక సంవత్సరం వరకు మరియు అన్ని ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన చెల్లించని లేదా క్లెయిమ్ చేయని డివిడెండ్లను చట్టం మరియు దాని నిబంధనల ప్రకారం ఇప్పటికే IEPF కు బదిలీ చేశాం. 2010-11తో సహా వరుసగా ఏడు సంవత్సరాల లేదా అంతకంటే ఎక్కువ (సంబంధిత వాటాలు) డివిడెండ్ చెల్లించబడలేదు లేదా క్లెయిమ్ చేయని అన్ని వాటాలను కంపెనీ IEPF పేరిట బదిలీ చేసింది మరియు సూచించిన వివరాలను కలిగి ఉన్న స్టేట్మెంట్ కంపెనీ వెబ్‌సైట్ www.gayatri.co.inలో ఉంచబడుతుంది.

'ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ అండ్ రీఫండ్) రూల్స్, 2016' ('రూల్స్') తో చదివిన చట్టం యొక్క సెక్షన్ 124 (6) ప్రకారం, ఏ డివిడెండ్ విషయంలో అన్ని వాటాల అవసరం వరుసగా ఏడు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ (సంబంధిత వాటాలు) చెల్లించబడలేదు లేదా క్లెయిమ్ చేయబడలేదు, కంపెనీ సూచించిన వివరాలతో కూడిన స్టేట్మెంట్‌తో పాటు IEPF పేరిట కంపెనీ బదిలీ చేయబడుతుంది.

తగిన చర్య(లు) తీసుకున్నందుకు ఈ నిబంధనల ప్రకారం కంపెనీ వాటాలను IEPF సస్పెన్స్ ఖాతాకు బదిలీ చేయాల్సిన బాధ్యత ఉన్న వాటాదారులకు జూన్ 27, 2019 నాటి వ్యక్తిగతంగా మీకు తెలియజేసింది. కంపెనీ చెల్లించని / క్లెయిమ్ చేయని డివిడెండ్ల యొక్క పూర్తి వివరాలను దాని వెబ్‌సైట్ www.gayatri.co.in లో ఉంచారు. మరియు భారత ప్రభుత్వం యొక్క కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MCA) చట్టం మరియు నిబంధనల ప్రకారం అవసరం.

కార్వీ ఫిన్టెక్ ప్రైవేట్ లిమిటెడ్‌కు వెంటనే దరఖాస్తు చేయకపోవడం ద్వారా డివిడెండ్లు ఏర్పాటు ఉంటే, 2011-12 సంవత్సరం నుండి మీకు చెల్లించని / క్లెయిమ్ చేయకుండా మిగిలి ఉండాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము. లిమిటెడ్ (గతంలో కార్వీ కంప్యూటర్ షేర్ ప్రైవేట్ లిమిటెడ్ అని పిలిచేవారు) రిజిస్ట్రార్లు మరియు కంపెనీ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్లు.

ఒకవేళ 2019 సెప్టెంబర్ 30 నాటికి డివిడెండ్ల కోసం మీ దావాను మేము స్వీకరించకపోతే, మేము చెప్పిన చట్టం మరియు నిబంధనల యొక్క అవసరాలకు అనుగుణంగా, సంబంధిత వాటాలను 'IEPF సస్పెన్స్ ఖాతాకు బదిలీ చేస్తాము. ఈ విషయంలో నిబంధనలలో పేర్కొనబడిన విధానాలు, తదుపరి నోటీసు లేకుండా. సంబంధిత వాటాలను ' IEPF సస్పెన్స్ ఖాతాకు బదిలీ చేసిన తరువాత, భవిష్యత్తులో వచ్చే డివిడెండ్లతో సహా, భవిష్యత్తులో వచ్చే అన్ని ప్రయోజనాలు IEPF కు జమ అవుతాయని వాటాదారులు దయతో గమనించవచ్చు.

ఇంకా, వాటాదారులు దయతో గమనించవచ్చు, పైన పేర్కొన్న బదిలీ చేసిన తరువాత, IEPF నుండి వాటిని పేర్కొన్న నిబంధనలలోని 7వ నిబంధన యొక్క నిబంధనలను పాటించడం ద్వారా మాత్రమే క్లెయిమ్ చేయవచ్చు.

విషయం మరియు నియమాలపై ఏవైనా ప్రశ్నలు ఉంటే దయచేసి కార్వీ ఫిన్టెక్ ప్రైవేట్ లిమిటెడ్‌లో కంపెనీ రిజిస్ట్రార్లు మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్లను సంప్రదించండి. లిమిటెడ్ (గతంలో కార్వీ కంప్యూటర్ షేర్ ప్రైవేట్ లిమిటెడ్ అని పిలిచేవారు), శ్రీ అనంతన్, 3, కార్వీ సెలీనియం టవర్ బి, ప్లాట్ నెంబర్ 31 – 32, గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్రాంగూడ, హైదరాబాద్ – 500032, ఫోన్ నెం: 040-67161500, 040-67161565, ఇ–మెయిల్: inward.ris@karvy.com లేదా సంతకం చేయని కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయంలో సంప్రదించగలరు.

Gayatri Projects Limited కొరకు
సం/-
(సిఎస్.వి.లక్ష్మి)
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 03 జూలై, 2019